Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, జూన్ 7, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నాలాల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ : హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్ జూన్ 6 నాలాల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వచ్చే నాలుగు నెలల పాటు నాలాలపైనే దృష్టి పెడుతామని, హైదరాబాద్‌లో వరద నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నామని, నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని, నాలాలపై పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమణల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడకూడదని హెచ్చరించారు. రసూల్‌పురా నాలాపై ఆక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ స్పష్టం చేశారు.



సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ టార్గెట్‌గానే పదేళ్ల పాటు రాజకీయ పోరాటం చేసి..సమయం వచ్చిన ప్రతీసారి గులాబీ పార్టీని, ఆ పార్టీ లీడర్లను కార్నర్ చేస్తూ వస్తూ ఉన్నారు. అధికారంలో ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా రేవంత్ మెయిన్ టార్గెట్ బీఆర్ఎస్సే. ఇష్యూ ఏదైనా..సమయం, సందర్భం కాకపోయినా కేసీఆర్ ప్రస్తావన లేకుండా రేవంత్ ప్రసంగం ముగిసేది కాదు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్‌లో పెద్ద రచ్చే జరుగుతోన్న రేవంత్ రియాక్ట్ కాకపోవడం ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# రేవంత్ మౌనం ఎందుకో?

**హైదరాబాద్, జూన్ 6, (వాయిస్ టుడే)**

సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ టార్గెట్‌గానే పదేళ్ల పాటు రాజకీయ పోరాటం చేసి..సమయం వచ్చిన ప్రతీసారి గులాబీ పార్టీని, ఆ పార్టీ లీడర్లను కార్నర్ చేస్తూ వస్తూ ఉన్నారు. అధికారంలో ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా రేవంత్ మెయిన్ టార్గెట్ బీఆర్ఎస్సే. ఇష్యూ ఏదైనా..సమయం, సందర్భం కాకపోయినా కేసీఆర్ ప్రస్తావన లేకుండా రేవంత్ ప్రసంగం ముగిసేది కాదు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్‌లో పెద్ద రచ్చే జరుగుతోన్న రేవంత్ రియాక్ట్ కాకపోవడం ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఎమ్మెల్సీ కవిత లెటర్, కేటీఆర్ టార్గెట్‌గా ఆమె విమర్శలు ఒక ఎత్తు అయితే..కేసీఆర్‌కు కాళేశ్వర కమిషన్ నోటీసులపై ధర్నా చేశారు కవిత. అంతేకాదు గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాటల తూటాలు పేలుస్తున్నారు. కవిత అధికార పార్టీని అంత టార్గెట్ చేస్తున్నా, బీఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని చర్చ జరుగుతున్నా రేవంత్ రెడ్డి మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏ చిన్న ఇష్యూపైనా అయినా వెంటనే రియాక్ట్ అయ్యే రేవంత్..ఆ పార్టీలో పెద్ద దుమారే చలరేగుతున్నా ఎందుకు స్పందించడం లేదన్న చర్చ మొదలైంది.అంతేకాదు కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ వెనుక సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్న ప్రచారం జరిగింది. రేవంత్‌రెడ్డే కవితతో లేఖ రాయించారన్న గుసగుసలు వినిపించాయి. అంతే కాకుండా కవిత కేసీఆర్‌కు రాసిన లెటర్ లీకవ్వడం వెనుక కూడా రేవంత్ రెడ్డి ఉన్నారన్న టాక్ వినిపించింది. ఇదే సమయంలో కవిత కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారని ప్రచారం జరిగింది.ఆరుగురు ఎమ్మెల్యేలతో వస్తానని మంత్రి పదవి ఇవ్వాలని ఆమె కాంగ్రెస్ అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టారనే వార్తలు వచ్చాయి. ఆ ప్రచారాన్ని కవిత కొట్టేపారేశారు. అక్కడితో ఆగకుండా కాంగ్రెస్ మునిగిపోయే నావ, ఆ పార్టీలో తానెందుకు చేరతానంటూ కామెంట్ చేశారు కవిత. ఆమె వ్యాఖ్యలపై మంత్రుల నుంచి హస్తం పార్టీ సీనియర్ లీడర్ల వరకు అందరూ రియాక్ట్ అయ్యారు. రేవంత్ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిరేపుతోన్న అంశం.మాజీ సీఎం కేసీఆర్‌కు సంబంధించిన ఏ అంశంపైనైనా క్షణాల్లో రియాక్ట్ అయ్యే సీఎం రేవంత్..ఈ సారి కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కుమ్ములాటలు నడుస్తున్నా ఎందుకు స్పందించడం లేదన్నది అందరిలో మెదిలే ప్రశ్న. అందులోనూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టార్గెట్‌గా కవిత చేసిన విమర్శలు, ఆరోపణలపై రేవంత్ రెడ్డి తప్పనిసరిగా రెస్పాండ్ అవుతారని అంతా భావించారు. బీఆర్ఎస్ పార్టీలోని అన్ని అంశాలపై నేరుగా మాట్లాడకపోయినా కనీసం మీడియాతో చిట్ చాట్‌లోనైనా స్పందించే రేవంత్ ఈ సారి ఎందుకు మౌనంగా ఉన్నారన్నదే రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపుతోంది.కనీసం కవిత కేసీఆర్‌కు రాసిన లేఖ వెనుక సీఎం రేవంత్ ఉన్నారన్న ప్రచారం జరిగినప్పుడైనా ఆయన స్పందిస్తారని రాజకీయవర్గాలు భావించాయి. కానీ రేవంత్ సైలెంట్‌గానే ఉంటూ వస్తున్నారు. అదీ కాకుండా కవిత కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న చర్చ జరిగినప్పుడు కూడా రేవంత్ రెస్పాండ్ కాలేదు. తాను జైల్లో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసే ప్రయత్నం జరిగిందని కూడా కవిత చిట్‌చాట్‌లో చెప్పుకొచ్చారు.మాట్లాడితే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనని విమర్శించే

(మిగతా 2వ పేజీలో)



# కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా చెప్పని ఈటల

హైదరాబాద్, జూన్ 6 : క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం ప్రారంభించామని.. నిధుల విడుదల తప్ప ఇతర విషయాల్లో ఆర్థిక శాఖ ప్రమేయం లేదని కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు 113వ సాక్షిగా హాజరైన మాజీ మంత్రి ఈటల రాజేందర్ తో మొదట అంతా నిజమే చెప్తానని ప్రమాణం చేయించిన తర్వాత పలు ప్రశ్నలు అడిగారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలు చేయాలని టెక్నికల్ టీం రిపోర్టుల ఆధారంగా సబ్ కమిటీ సిఫారసు చేసుందని తెలిపారు. ఈ మేరకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆ తర్వాత . మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని ఈటల తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని.. అందుకే 150 నుంచి 148 కుదించామన్నారు. మూడు బ్యారేజీలు ఎవరి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నారన్న కాళేశ్వరం కమిషన్ మరోసారి అడదడంతో.. క్యాబినెట్ నిర్ణయం తీసుకుందనిచెప్పారు. ప్రాజెక్టు రీ డిజైన్ ఎందుకు చేయాల్సి వచ్చిందో ఈటల చెప్పారు. మహారాష్ట్ర అభ్యంతరం చెప్పడంతో సీఎం కేసీఆర్ సబ్ కమిటీ వేశారని ..హరీష్ రావు చైర్మన్‌గా సబ్ కమిటీలో నేను, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నామమన్నారు.ఎక్స్‌పర్ట్ కమిటీ,

(మిగతా 2వ పేజీలో)

# గంధమల్ల రిజర్వాయర్ పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన

**తిరుమల లాగా యాదగిరి గుట్ట ఆలయాన్ని అభివృద్ధి**

**యాదగిరిగుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు**



యాదాద్రి భువనగిరి జూన్ 6 : తిరుమల దేవస్థానం లాగా యాదగిరి గుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాంమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా మార్చారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామని అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో సిఎం రేవంత్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆలేరు రైతుల కల నేరవేర్చేందుకు గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేశారు. దాంతోపాటు జిల్లాలో రూ.15 వందల కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభించారు.అనంతరం తిర్మలాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. గంధమల్లను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేకపోయిందని ప్రశ్నించారు. మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని సిఎం అన్నారు. సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ప్రశ్నించారు. “ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదు.. గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నాం” అని సిఎం రేవంత్ అన్నారు.

# రాజాసింగ్ దారెటు



**హైదరాబాద్, జూన్ 6, (వాయిస్ టుడే)**

రాజాసింగ్. కట్టర్ హిందూ. 2018లో తెలంగాణలో బీజేపీ గెలిచిన ఒకే ఒక్క సీటు ఆయనదే. తెలంగాణలోనే కాదు..నార్త్ స్టేట్స్‌లో రాజాసింగ్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. అలాంటి రాజాసింగ్ ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కాక రేపుతున్నారు. ధిక్కార స్వరం వినిపిస్తూ..ఏకంగా స్టేట్ లీడర్లను టార్గెట్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు తన అసంతృప్తిని తెలియజేస్తూ..రాష్ట్ర నాయకత్వం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వస్తున్నారు. పాత సామాన్లను బయటకు పంపితే పార్టీ బాగుపడుతుందని డా.లక్ష్మణ్, కిషన్‌రెడ్డి లాంటి నాయకులపై ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసి చర్చకు దారి తీశారు రాజాసింగ్.హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ, ఎంపీ అభ్యర్థిగా మాధవీలత సెలక్షన్, గోల్కొండ జిల్లా అధ్యక్ష పోస్ట్ విషయంలో..ఇలా అడపా దడపా రాష్ట్ర నాయకులపై రాజాసింగ్ తన గళం వినిపిస్తూ వస్తున్నారు. కానీ ఎమ్మెల్సీ కవిత కామెంట్స్ కరెక్టే అన్నట్లుగా..రాజాసింగ్ స్పందించిన తీరే పెద్ద చర్చకు దారితీసిందిబీజేపీలో విలీనం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమైందని కామెంట్స్ చేసి ఎమ్మెల్యే కవిత కారు పార్టీలో కలకలం సృష్టించారు. తమ పార్టీ నేతలు మంచి ప్యాకేజీ ఇస్తే దేనికైనా సిద్ధపడుతారంటూ రాజాసింగ్ బీజేపీలో రచ్చకు తెరలేపారు. అయితే రాజాసింగ్ వ్యాఖ్యలపై కొందరు బీజేపీ కార్యకర్తలు మండిపడుతున్నారట. రాజాసింగ్ లైన్ దాటుతున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారట. రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ కూడా చేస్తున్నారట. ఈ వ్యవహారంపై ఆగ్రహంతో ఉన్న రాజాసింగ్..సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన క్యాడర్‌పై కాకుండా వారి వెనకున్న నాయకుల టార్గెట్‌గా అటాక్ షురూ చేశారట.ఈ విషయాలన్నీ నిశితంగా గమనిస్తున్న జాతీయ నాయకత్వం రాజాసింగ్‌కు నోటీసులు ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. మూడు, నాలుగు సార్లు,

(మిగతా 2వ పేజీలో)

# కరీంనగర్లో టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని త్వరగా నిర్మించాలి

**చైర్మన్ బిఆర్‌నాయుడును కోరిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**



తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో కరీంనగర్ లో నిర్మించ తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని త్వరగా నిర్మించాలని సదరు దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడును కోరారు. శుక్రవారం బీఆర్ నాయుడును హైదరాబాదులో కలిసిన వినోద్ కుమార్ కరీంనగర్ లో నిర్మించ తలపెట్టిన దేవస్థానం గురించి వివరించారు. 31 మే 2023 నెలలో ఆలయ నిర్మాణానికి అప్పటి టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తోపాటు నేను మరియు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ తదితరులు టీటీడీ వేద పండితుల మధ్య వైభవంగా భూమి పూజ నిర్వహించామని, అయితే ఆ తర్వాత ఆలయ పనులు ముందుకు సాగలేదని, బీఆర్ నాయుడుకు వివరించారు. టీటీడీ ఆధ్వర్యంలో కరీంనగర్లో అద్భుతమైన ఆలయాన్ని నిర్మిస్తామని అప్పటి అధికారులు హామీ ఇచ్చారని, అందుకు అవసరమైన స్థలాన్ని కూడా కేటాయించామని, ఇక్కడ శ్రీవారి ఆలయాన్ని నిర్మించినట్లయితే అనేక జిల్లాల భక్తులకు కొంగుబంగారంగా మారే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన టిటిడి చైర్మన్ త్వరలో ఆలయ నిర్మాణం పనులు చేపడుతామని వినోద్ కుమార్ కు హామీ ఇచ్చారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనినేత్రం
శనివారం,
జూన్ 7, 2025

# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో జరిగిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలియజేస్తూ చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు

కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలుపుతూ బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేల సత్పతి ని కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిది లో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజన లోపభుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ... మున్సిపల్ రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్చిన్నం చేసేదిగా ఉందన్నారు. ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుదీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592 గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్ గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి ప్రతి డివిజన్లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించినారు కానీ కొన్ని డివిజన్లో 2000 మరియు 3000 మాత్రమే ఉన్నాయి మరికొన్ని డివిజన్లో 7000 మరియు 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేసినారు ఇట్టి డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో



ఉన్న ప్రజలను మరియు నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించడం జరిగింది సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 పీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదు. అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# రైతు మహోత్సవంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, తుమ్మల

హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవం కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన 150 కి పైగా స్టాల్ లను మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. స్టాల్ లలో ఆయిల్ ఫామ్, ప్రకృతి సిద్ధంగా పండించిన కూరగాయలు, ఉద్యానవన,పట్టు పరిశ్రమకు సంబంధించిన వాటిని పరిశీలించారు. భారీగా దిగుబడి వచ్చిన పామాయిల్ పంట పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టుగుళ్ళ దండలను పరిశీలించారు. నూనె గింజల ఉత్పత్తి స్టాల్ లను పరిశీలించారు. ఆధునిక సాంకేతికత తో కూడిన వ్యవసాయంలో అధునాతన యంత్రాలను పరిశీలించారు. డ్రిప్ ఇరిగేషన్ ,కొత్తగా వచ్చిన స్ప్రింక్లర్లను పరిశీలించారు. పండ్ల రకాల నూతన వంగడాలను పరిశీలించారు. వివిధ రకాల పంటల విత్తనాలను పరిశీలించారు. చీడ పీడల నుండి పంటలను రక్షించడానికి ఉపయోగించే క్రిమి సంహారక మందుల గురించి ఆరా తీశారు. నీలి విప్లవం ద్వారా చేప పిల్లల ఉత్పత్తి ,శనిగరం ప్రాజెక్ట్ లో విడుదల చేసిన చేపలను ఎక్స్పరిమెంట్ ద్వారా అధికారులు వివరించారు. పాడి పరిశ్రమ పాల ఉత్పత్తి స్టాల్ లు ,మేకలు ,గొర్రెలు ,ఆవులు ,గేదెలు ,కృత్రిమ గర్భధారణ తదితర వాటినీ పరిశీలించారు..



# రేవంత్, ఉత్తమ్.. చంద్రబాబుకు దాసోహం అయ్యారు: హరీష్

హైదరాబాద్ జూన్ 6 : సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు.. ఎపి సిఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటుంటే.. ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా చంద్రబాబు ఇంటికి వెళ్ళి బజ్జీలు తిని వచ్చాడని.. అప్పటినుండి చంద్రబాబుకు ఎదురు చెప్పడం లేదని దుయ్యబట్టారు. కృష్ణా నది జలాల్లో మన వాటాలో ఉండే 65 టీఎంసిల నీళ్ళు వాడుకోకుండా.. ఆంధ్రాకు వదిలేస్తున్న చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని హరీష్ రావు మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు ఆడడంలో రేవంత్ రెడ్డిని మించి పోతున్నాడని ఎద్దేవా చేశారు.హరీశ్ రావు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడి సీఎం అయ్యాడు. నేను ఆయనకంటే కంటే తక్కువ అబద్ధాలు ఆడాను.. అందుకే సీఎం కాలేదు అనుకొని ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఎక్కువ అబద్ధాలు ఆడుతున్నాడు. ఉత్తమ్ ని మీడియా వాళ్లు గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి అడిగితే నేను ఇంక ప్రిపేర్ అయ్యి రాలేదు అంటున్నాడు. గతంలో కూడా అసెంబ్లీలో ఇలాగే ప్రిపేర్ అయ్యి రాలేదు అన్నాడు. నీటిపారాదుల శాఖ మంత్రిగా ఇంత అసమర్ధతగా ఉంటారా?. కేబినెట్ మీటింగ్ లో బనకచర్ల ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడలేదు?. చంద్రబాబు గోదావరి నీళ్లు అక్రమంగా తరలించుకపోతుంటే సుప్రీం కోర్టుకు వెళ్లి ఆపే బాధ్యత మీకు లేదా?. రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ లో ప్రధాన మంత్రిని ఎందుకు ప్రశ్నించలేదు?" అని నిలదీశారు.




# ముద్రగడకు క్యాన్సర్

## చికిత్స చేయించట్లేదని కుమార్తె క్రాంతి ఆందోళన



విజయవాడ : వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి ఆరోగ్యంపై ఆయన కుమార్తె క్రాంతి ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్ గా మారింది. తన తండ్రి క్యాన్సర్ బారిన పడ్డారని.. తన సోదరుడు గిరి సరైన చికిత్సను చేయించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన ఓ మాజీ వైకాపా ఎమ్మెల్యే తనను తండ్రిని కలవడానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారన్నారు. కానీ గిరి , అతని మామ నా తండ్రిని కలవడానికి అనుమతించలేదని ట్వీట్లో తెలిపారు. తన తండ్రి ఆరోగ్యం గురించి ఎటువంటి సమాచారం లేదని క్రాంతి ఆందోళన వ్యక్తం చేశారు. తమ దగ్గరి బంధువులకు, ముద్రగడ సన్నిహితులకూ కూడా ఎటువంటి సమాచారం ఇవ్వలేదని క్రాంతి చెబుతున్నారు. గిరి, అతని బంధువుల ముద్రగడను బంధించి, ఒంటరిగా ఉంచుతున్నారని తెలిసిందని.. ఎవరూ ముద్రగడను సంప్రదించడానికి, మాట్లాడటానికి అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది దారుణమని.. ఎంత మాత్రం సహించే విషయం కాదని క్రాంతి స్పష్టం చేశారు. రాజకీయ కారణాల కోసం ఇలా చేస్తున్నట్లయితే వదిలిపెట్టనని సోదరుడు గిరికి క్రాంతి హెచ్చరించారు. తన తండ్రి మెరుగైన వైద్యం పొందడానికి అర్హుడని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ముద్రగడ పద్మనాభానికి వ్యతిరేకంగా క్రాంతి మాట్లాడారు. జనసేన పార్టీలో చేరారు. అప్పట్లో ముద్రగడ కూడా తన కూతురుకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. అప్పటి నుంచి ఇరు కుటుంబాల మధ్య సంబంధాలు లేనట్లుగా తెలుస్తోంది. అయితే ముద్రగడకు అనారోగ్యంగా ఉన్నా బయటకు చెప్పకపోవడం, కుమార్తెను చూసేందుకు అనుమతించకపోవడం వివాదాస్పదమవుతోంది. ఇటీవల వెన్నుపోటు దినంలో చాలా మంది పాల్గొన్నారని అందరికీ థ్యాంక్స్ చెబుతూ ముద్రగడ పేరుతో లేఖ బయటకు వచ్చింది. అనారోగ్యం వల్ల తాను పాల్గొనలేకపోయానని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ముద్రగడ వ్యవహారాలన్నీ వైసీపీ నేత ఆయన కుమారుడు గిరి చూసుకుంటున్నారు.

# భారత్‌లో 5 వేలు దాటిన కరోనా కేసులు

న్యూఢిల్లీ జూన్ 6 : దేశంలో క్రమంగా మహమ్మారి కరోనా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా ఇండియాలో కోవిడ్ కేసులు 5000 దాటాయి. గత 24 గంటల్లో కొత్తగా 500 కరోనా కేసులు, నాలుగు మరణాలు సంభవించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. దీంతో దేశవ్యాప్తంగా కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 5364కు చేరుకున్నాయి.అత్యధికంగా కేరళలో యాక్టివ్ కేసులు 1679కు చేరుకున్నాయి. తరువాత గుజరాత్ (615), పశ్చిమ బెంగాల్ (596), ఢిల్లీ(592) ఉన్నాయి. గత 24 గంటల్లో కేరళలో రెండు మరణాలు సంభవించగా, కర్ణాటక, పంజాబ్‌లో ఒక్కొక్కరు మరణించారు. గత 24 గంటల్లో 764 మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. కోవిడ్ కేసుల పెరుగుదల నేపథ్యంలో, ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది.



మొదటిపేజీ తరువాయి)

# రేవంత్ మౌనం ఎందుకో?

రేవంత్..కవిత అంత మంచి అస్త్రం అందించినా ఎందుకు రియాక్ట్ కాలేదన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ అంశాల్లోనే కాదు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిచ్చిన అంశంపైనా ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి స్పందించలేదు. ఇలా కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌కు సంబంధించిన ఏ అంశంపైనా ముఖ్యమంత్రి రియాక్ట్ కావడం లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ పేరెత్తితేనే ఒంటికాలుపై లేచే రేవంత్ రెడ్డి..ఇంత జరుగుతున్నా ఎందుకు మౌనం వహించారన్నదే తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తి రేపుతోంది.

## కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా చెప్పని ఈటల

టెక్నికల్ కమిటీ, సబ్ కమిటీ నిర్ణయం మేరకు రీ డిజైన్ జరిగిందని తెలిపారు. రీ డిజైన్ చేయడానికి సబ్ కమిటీ సంతకం చేసిందని తెలిపారు. మూడు బ్యారేజీలు అక్కడ కట్టకూడదని టెక్నికల్ కమిటీ రిపోర్టు ఇచ్చిందా అని కమిషన్ ప్రశ్నించడంతో.. టెక్నికల్ కమిటీ చాలా రిపోర్టులు ఇచ్చాయి.. ఫైనల్‌గా మూడు బ్యారేజీల నిర్మాణం నిర్ణయం క్యాబినెట్ తీసుకుందని స్పష్టం చేశారు. DPR కోసం 597. 45 లక్షలు వ్యాప్కోస్ సంస్థకు ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన విషయం తనకు తెలియదన్నారు. డిపిఆర్ అప్రూవల్ సహా అన్ని అనుమతులు క్యాబినెట్లో తీసుకున్నామని నిధుల సమీకరణ, లోన్స్ కోసం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఫైనాన్సు పరిధిలోకి కార్పొరేషన్ రాదని ఈటల తెలిపారు. కార్పొరేషన్ నుంచి నిధులను కలెక్షన్ చేసి లోన్స్ రీపేమంట్ చేయాలని అనుకున్నాంమన్నారు. కానీ కార్పొరేషన్ ద్వారా నిధుల కలెక్షన్ కాలేదన్నారు.నిధుల విడుదల అంతా కార్పొరేషన్ ద్వారానే జరిగాయి ఆర్థిక శాఖకు సంబంధం లేదని తెలిపారు. 2016 తమ్మిడిహట్టి ప్రాజెక్ట్ అంచనా రూ.16,500 కోట్లు.. ఆ తర్వాత తమ్మిడిహట్టి అంచనా రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. రూ. 63 వేల కోట్లతో మొదట కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టారు. ఆ తర్వాత కాళేశ్వరం అంచనా రూ.82 వేల కోట్లకు పెరిగిందని.. తుమ్మడిహట్టి ద్వారా నీటి అవసరాలు తీరవని CWC రిపోర్టుతో.. ప్రత్యామ్నాయం చూడాలని ప్రభుత్వం కోరడంతోనే కాళేశ్వరం ఎంపిక జరిగిందన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయవద్దు.. విచారణ పూర్తి చేయాలని.. ఇప్పటికే ఏడాదిన్న కాలం వృదా చేశారు...కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్టుగా ఎక్కడ అవినీతి జరిగిందో బయటపెట్టాలని ఈటల డిమాండ్ చేశారు.

### గంటన్నర పాటు సాగిన విచారణ

మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. కమిషన్ ముందు 113వ సాక్షిగా ఆయన హాజరయ్యారు. అయితే, తొలుత ఓపెన్ కోర్టులో ఈటల రాజేందర్ తో అంతా నిజమే చెప్తానని ప్రమాణం చేయించిన కమిషన్.. ఆ తరువాత ఆయన్ను 19 ప్రశ్నలు అడిగింది. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ పలు అంశాలకు సంబంధించి ఈటలపై ప్రశ్నల వర్షం కురిపించారు. సుమారు గంటన్నర పాటు కాళేశ్వరం కమిషన్ ఈటలను విచారించింది.

## రాజాసింగ్ దారెటు

గెలిచినంత మాత్రన వారు ఏది మాట్లాడినా సాగుతుందని అనుకోవద్దని అవసరం అనుకుంటే చర్యలకు సిద్ధం కావాల్సి ఉంటుందని..ఇటీవల జరిగిన వర్క్ షాప్‌లో బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ హెచ్చరించారు.ఈ క్రమంలోనే రాజాసింగ్‌కు నోటీసులు ఇస్తారన్న దానిపై పార్టీ ఆఫీస్‌లో చర్చ జరుగుతుంది. నోటీసులు ఇస్తారన్న మ్యాటర్ లీక్ కావడంతో గోషామాల్ ఎమ్మెల్యే స్వరం పెంచారు. తనకు నోటీసులు ఇవ్వడం కాదు దమ్ముంటే సస్పెండ్ చేయాలని సవాల్ చేస్తున్నారు. తాను బయటికి వెళ్లే ముందు అందరి బండారాన్ని బయటపెడతానని హెచ్చరిస్తున్నారు.అయితే రాజాసింగ్ కామెంట్స్..అందుకు బీజేపీ నేతల నో రియాక్షన్ చూస్తుంటే.. అసలు ఏం జరుగుతుందో పార్టీ క్యాడర్, లీడర్లకు అర్థం కావడం లేదట. బీజేపీని రాజాసింగ్ టార్గెట్ చేస్తున్నారా? లేక రాజాసింగ్‌నే రాష్ట్ర పార్టీ నేతలు టార్గెట్ చేస్తున్నారా అనేది అర్థం కావడం లేదట. బండి సంజయ్‌తో పాటు పలువురు నేతలు తనతో బానే ఉంటూ.. కిషన్‌రెడ్డితో కలిసి తనపై కుట్ర చేస్తున్నారని భావిస్తున్నారట రాజాసింగ్. అందుకే అందరినీ టార్గెట్ చేస్తూ..రాజాసింగ్ అటాకింగ్ స్టార్ట్ చేశారని అంటున్నారు.2014లో పార్టీలో చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నానని..అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుని గోసేవ చేసుకుంటున్నానని చెప్తున్నారట రాజాసింగ్. తెలంగాణలో బీజేపీ ఎప్పుడో అధికారంలోకి రావాలని, కానీ రిటైరైన వ్యక్తులు పార్టీలో ఉంటే ఎప్పటికీ బీజేపీ అధికారంలోకి రాదంటున్నారాయన. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ సీఎంతో కొందరు బీజేపీ నేతలు రహస్యంగా భేటీ అవుతున్నారని ఆరోపించారు.ఇప్పటికే 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజాసింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత జాతీయ నాయకత్వం ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేసింది. ఇప్పుడు మరోసారి ఆయనపై చర్యలు తీసుకుంటారా అన్నది సస్పెన్స్‌గా మారింది. కమలం పార్టీకి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న రాజాసింగ్ వెనుక ఎవరున్నారనేది హాట్ టాపిక్‌గా అవుతోంది. రాష్ట్రానికి చెందిన కొందరు నేతల సపోర్ట్‌తోనే రాజాసింగ్ ధిక్కార స్వరం వినిపిస్తున్నారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.



# 15 రోజులకోసారి తెలంగాణ కేబినెట్ సమావేశాలు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్ సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజుల ఒక్కసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినేట్‌లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు 17 సార్లు కేబినెట్ భేటీలు జరిగాయి.

# ఉత్తం కుమార్ రెడ్డికి అఖిలపక్ష సమావేశ ఆహ్వానం



సికింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ఈనెల 9న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరగబోవు అఖిలపక్ష సమావేశానికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని ఆహ్వానించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గత 57 సం.రాలుగా అధికారిక నీటి దోపిడి, ఈ 11 సం.రాలు కేంద్ర సహకారంతో జరుగుతున్న ప్రాంత నీటి దోపిడి నీ శాశ్వతంగా అడ్డుకునే ఆలోచనకు, కార్యాచరణ కు ఈ సమావేశం ఉద్దేశించబడిందని తెలిపారు. కృష్ణను ముంచింద్రు గోదావరి మీద పడ్డరు అనే అంశంపై, ఆంద్ర జల దోపిడిని అడ్డుకుందాం తెలంగాణ జల్ బచావో అనే నినాదంతో అఖిలపక్ష సమావేశానికి రావలసిందిగా నీటిపారుదల శాఖ మంత్రి నీ, వివిధ పార్టీ నాయకులను ఆహ్వానించినట్లు తెలిపారు. తమ మీద ఆదారపడ్డ బలహీనతను ఆధారంగా చేసుకొని గోదావరి - కావేరి నదుల అనుసందానమనే ప్రాజెక్టు పేరున ఇప్పటికే పోలవరం పై 42 వేల కోట్లు తీసుకొన్న అనుభవంతో బనక చర్ల- క్రిష్ణా- నంద్యాల, సోమ శిల, కావేరి పేర మరో 82 వేల కోట్లు కేటాయింపుకై ఆంధ్ర ప్రభుత్వము చేస్తున్న ప్రయత్నాల వల్ల గోదావరి కూడ క్రిష్ణా నది వలె తెలంగాణకు శాశ్వతంగా ఉపయోగ పడకుండా చేసే కుట్రలను అడ్డుకోవలసిన సమయమిదేనని సరనారాయణ తెలిపారు. క్రిష్ణా, గోదావరీ లపై బాతీయ హెూదా తో కూడుకున్న పోజెక్టులు అవసరమైన నిధులిచ్చి ఆ ప్రాజెక్టులు పూర్తయ్యే వరకు ఏ ఒక్క తెలగాణ నీటి బొట్టు ఆంధ్రకు కేటాయించవద్దని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. నదుల అనుసందాన పథకానికి నర్మదా గోదావరి క్రిష్ణ అనుసంధానం పై తప్ప, గోదావరి కావేరికి తెలంగాణ ఎలా ఒప్పుకుంటుందని ఈనెల 24న జరిగే అనుసంధాన సమావేశాన్ని దాని ఉద్దేశాన్ని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై మరింత విస్తృత చర్చ ఉంటుందని ఆయన తెలిపారు. మంత్రిని కలిసిన బీసీ సంక్షేమ సంఘం సభ్యులు గుజ్జ క్రిష్ణ, పి. సుధాకర్ ముదిరాజ్, నందగోపాల్, రామలింగం, ఉదయ తదితరులు పాల్గొన్నారు.



# సిటీ సెంటర్ లైబ్రరీలో ఎరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టోత్సవం

## హాజరైన చైర్మన్ లైబ్రరీ ఉద్యోగులు....

సికింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీ ఆవరణలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఉత్సవం శుక్రవారం కనుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు కిషోర్ నేతృతంలో 9 మంది పండితులు మండప పునః పూజలు కళాహోమాలు, స్పర్శ హెూమాలు, అంగ హోమాలు, మహా పూర్ణాహుతి, కుంబాభిషేకం, మహాకుంభం, అమ్మవారి దర్శనం, మండప ఉద్వాసన, వేద ఆశీర్వచనం, పండిత సత్కారం తదితర కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. లైబ్రరీ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పొట్లూరు పద్మజ, ఉద్యోగ సంఘం నాయకులు బొల్లం మహేందర్, అవినాష్ రావు, వెంకటేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, చంద్రకళ, సుబ్బలక్ష్మి, వెంకటేశ్వర్ రెడ్డి, యాదమ్మ తోపాటు రిటైర్డ్ ఉద్యోగులు చంద్రయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

## వర్షాకాల ముందస్తు పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులకు దూరంగా ఉండొచ్చుని, అందుకుగాను జిహెచ్ఎంసి అధికారులు,సిబ్బంది పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ప్రజారోగ్యం, పారిశుద్ధ్యంపై ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ భరత్ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్లను, ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి చెత్తను ఎత్తివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ రెడ్డి బాకారం లక్ష్మణ్,తుమ్మల దేవి రెడ్డి,ఈగ ఆంజనేయులు,సల్లా ప్రభాకర్ రెడ్డి ,ఖాజా మౌలానా,అన్వర్,కంచమిది శ్రీనివాస్,మహంకాళి రాజు,బకారం అరుణ్ ,రంగుల శేఖర్ పాల్గొన్నారు.




# కాంగ్రెస్ సీనియర్ నేత పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జాగా రెడ్డి ఫైర్

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కేసీఆర్ కి కమిషన్ ముందు క్లీన్ చీట్ ఇచ్చారుదీనికి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలిఈటెల స్టేట్మెంట్ నీ కిషన్ రెడ్డి సమర్థిస్తున్నారా వ్యతిరేకిస్తున్నా రా.పదేళ్ళుగా మోడీఅమిత్ షా లు కాళేశ్వరం %ఎతీం% కి ఏటీఎం గా మారింది అని అన్నారు. దానికి కట్టుబడి ఉన్నారా?ఈటెల రాజేందర్ కేసీఆర్ కి ఇచ్చిన క్లీన్ చిట్ నీ సమర్ధిస్తారా రెండిటికి సమాధానం చెప్పండి కిషన్ రెడ్డి

కమిషన్ విచారణ లో నీ మెడకు చుట్టుకుంటుంది అని కేసీఆర్ తో కమిట్ అయ్యావా.

ఇది కూడా కిషన్ రెడ్డి కి చెప్పి కమిట్ అయ్యవేమో అని కాంగ్రెస్ పార్టీ కి అనుమానం ఉంది. గతం లో పిసిసి చీఫ్ గా సీఎం రేవంత్ అయ్యాక కూడా కాళేశ్వరం పై ఒకటే విధానం తో ఉన్నారు. అందుకే కమిషన్ విచారణ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ క్లియర్ బీజేపీ డిల్లీ డైరెక్షన్ లోనే ఈటెల కేసీఆర్ కి క్లీన్ చిట్ ఇచ్చారా అనే అనుమానం కూడా మాకు ఉంది.

# కూల్చివేయ్యడం కాదు, కేసులు పెట్టి జైలుకు పంపండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ జూన్ 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని సర్వే నెంబర్ 326,307లలో గత కొంతకాలంగా ఆగిన కబ్జాలు నిర్మాణాలు నేడు మళ్ళీ వారం రోజుల నుండి ఎలాంటి భయం లేకుండా పగలు కుడా నిర్మాణాలు జరుగుతున్నాయని,రెవెన్యూ అధికారులు పదుల సంఖ్యలో నెలకొన్న అక్రమంగా నిర్మాణాలలో ఒకటి అర నిర్మాణాలు కూల్చి చేతులు దులుపుకోవడం సరికాదని, వెంటనే కూల్చివేత్తలను తెలివిగా అడ్డుకుంటున్న వారిని అరెస్టు చేసి శిక్షించాలని నేడు మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్ ఐ కరీముల్లా సిపిఐ నాయకత్వం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అక్రమ నిర్మాణాలను కూల్చివేయ్యకపోతే స్వయంగా ప్రజలను కుడతీసుకొని గుడిసెలు వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్, నాయకులు నర్సింహా రెడ్డి,రవి,సుంకిరెడ్డి,సామెల్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించారు. టెర్మినల్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన రోడ్లు, పార్కింగ్ ,వ్యాపార సముదాయాలు వంటి అంశాలపై మాట్లాడారు.స్టేషన్ లో సరైన వసతులు లేక చాలా ఇబ్బంది అవుతుంది అని , విద్యుత్ దీపాలు లేక అలాగే చుట్టూ పక్కల వారికి ఇబ్బందులు పడుతున్నారని,ఆయన చర్లపల్లి రైల్వే స్టేషన్ మరమ్మతులు త్వరగా చేయాలని అలాగే గాలివానకు దెబ్బతిన్న చర్లపల్లి రైల్వే స్టేషన్ కి జరుగుతున్న మరమ్మతు పనులను వేగవంతం చేయాలనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో బోరెవెల్ మరియు డ్రైనేజీ పనులు ప్రారంభం

కుత్బుల్లాపూర్ జూన్ 6(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవగాంధీనగర్ లో ముస్లిం మైనారిటీ ఖబ్రస్తాన్ లో నీరు లేక మరియు రాజీవగాంధీనగర్ లో డ్రైనేజీ లేక బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది గురౌతున్నారని బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. సదురు కమిషనేర్ మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా బోరెవెల్ మరియు డ్రైనేజీ పనులు ప్రారంభమించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు , న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయి రాజు, శ్రీనివాస్, సిద్దనోల్ల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల విష్ణు, సన్నీ, విజయ్, అలీ, ఫరీద్, మొహమ్మద్ మాజీబ్, మొహమ్మద్ షకీల్, సురేష్, భూమి రాజ్, ఎర్రోళ్ల యేసు, శంషుద్దీన్, పవన్, శివ, నిరంజన్, మూలాన, ఎండి పరమేష్, టీ సన్నీ పాల్గొన్నారు.



# శ్రీ విజయ దుర్గా దేవి సమేత బంగారు మైసమ్మ దేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జూన్ 6(వాయిస్ టుడే ): పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ లోని శ్రీ విజయ దుర్గాదేవి సమేత బంగారు మైసమ్మ దేవాలయ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. అనంతరం బ్రహ్మోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే అహ్వానిస్తూ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి, సెక్రెటరీ యాదగిరి, సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, శివ, బాలస్వామి, దొరబాబు, కుమార్, సూరి, వినోద్, మహేష్, శేఖర్, ప్రేమ్ కుమార్, దేముడు, రాము, జ్ఞానేశ్వర్, శోభన్, రవీందర్, రవి, రాము మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# 11 లక్షల రూపాయలతో కాప్రా ఈద్గా ఫ్లోరింగ్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- కాప్రా డివిజన్ పరిధిలోని ఈద్గా 11 లక్షల రూపాయల నిధులతో ఫ్లోరింగ్ పనులను పూర్తి కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంబంధిత అధికారులకు సూచించారు.బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, ఈద్గా కమిటీ అధ్యక్షుడు మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దిన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ డాక్టర్ ఏఎస్ రావు నగర్, డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి ఘనంగా సభకు స్వాగతం పలికిన ఎమ్మెల్సీ మల్లన్న

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : తిమ్మాపూర్ బహిరంగ సభ హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్సీ మల్లన్న..అనంతరం సభా వేదిక ఆసీనులై సభను ప్రారంభించారు. ఈ సభకు భారీ ఎత్తున కార్యకర్తలు,ప్రజలు తరలి వచ్చారు.





# జర్నలిస్టులకు పూర్తి స్థాయి అక్రిడేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలి

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్...

సికింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని జర్నలిస్టులకు వెంటనే పూర్తిస్థాయి అక్రిడేషన్ కార్డులను జారీ చేయాలని టిడబ్ల్యూజెఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, కార్యదర్శి ఇ.చంద్రశేఖర్, నాయకులు రఘు, జగదీష్, ప్రభాకర్ తదితరులు సచివాలయం లో సమాచార శాఖ కమీషనర్ హరీష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అక్రిడియేషన్ కార్డులపై స్టిక్కర్ విధానానికి స్వస్తి చెప్పాలని కోరారు, జర్నలిస్టుల సమస్యలను చర్చించడానికి వీలుగా జర్నలిస్టుల తో ఓ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో చేపడుతున్న జర్నలిస్టుల శిక్షణా తరగతులను ఐజెయు వాళ్ళకు మాత్రమే కాకుండా జర్నలిస్టుల అందరికీ వర్తింప చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై రానున్న కాలంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య పేర్కొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 7 జూన్ 2025



## చేప ప్రసాద పంపిణీకి ప్రభుత్వ సహకారం సరికాదు

### ఆస్తమా రోగుల కోసం జిల్లాల్లో వైద్యులను, మందులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

### జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ...

సికింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి ఏటా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే చేప ప్రసాదం పంపిణీకి ప్రభుత్వ సహకారం సరికాదని జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అభిప్రాయ పడింది. చేప ప్రసాదంతో ఆస్తమా తగ్గదని జనవిజ్ఞాన వేదిక తెలంగాణ సైన్స్ కమ్యూనికేషన్ సబ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ. రామచంద్రయ్య అన్నారు. చేప ప్రసాదంలో ఆస్తమాను తగ్గించే ఎలాంటి వైద్య లక్షణాలు లేవని పరీక్షల్లోనే నిరూపణ అయిందని, అయినా చేప ప్రసాదం పంపిణీనీ బత్తిన సోదరులు ఆపకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. చేప ప్రసాదం పంపిణీకి వచ్చే ఆస్తమా రోగులకు వ్యాధి తగ్గడం అటు ఉంచితే, మరిన్ని కొత్త రోగాలు వస్తున్నాయని తెలిపారు. చేప ప్రసాదంతో ఆస్తమా తగ్గడం అనేది కేవలం మూఢవిశ్వాసం మాత్రమేనని చెప్పారు. ఎలాంటి వైద్య ప్రామాణికత లేని చేప ప్రసాదానికి ప్రభుత్వం సహకరించడం సరికాదన్నారు. ఇది ఆస్తమా రోగుల ప్రాణాలతో చెలగాట మాడటమేనని చెప్పారు. జెవివి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ..ఆస్తమా రోగుల కోసం ప్రతి జిల్లాలో వైద్యులను, మందులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. వర్షాకాలం, శీతాకాలం సీజన్లో ఆస్తమా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేక, సరైన మందులు కొనలేక పోతున్నారని చెప్పారు. ఆస్తమాకు ఎవరు వైద్యం చేస్తున్నామని చెప్పినా రోగులంతా వెళ్తున్నారని, ఇది వారి నిస్సహాయత ను తెలియజేస్తుందని తెలిపారు. బత్తిన సోదరుల దగ్గర కూడా జనం అలాగే వస్తున్నారని తెలిపారు. ఆస్తమా పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకానీ ఎలాంటి వైద్య లక్షణాలు ఇసుమంత కూడా లేని చేప ప్రసాదం పంపిణీకి ప్రభుత్వం సహకరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సమత విభాగం రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ పి రజిని, జేవివి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఎస్పీ లింగస్వామి, జెవివి హైదరాబాద్ నగర నాయకులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




## అత్యంత వైభవపితంగా దుర్గామాత అమ్మవారి విగ్రహం ప్రతిష్టాపన

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, జూన్ 6(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ కాలనీలో దుర్గామాత అమ్మవారి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో బస్తీ వాసులు మరియు వేద పండితుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ విజయభాస్కర్ రెడ్డి కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విగ్రహ ప్రతిష్ట మరియు శాంతి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శివ చౌదరి, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య, లక్ష్మణ్ రెడ్డి, ముత్యాల రెడ్డి, సాయిరాం, బన్నీ, సంజు, కుర్మయ్య, మల్లేష్, పాషా, యాదగిరి, రాజు, శ్రీకాంత్ తదితరులు పూజలో పాల్గొనారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్



ముదిగొండ మండలం జూన్ 6 వాయిస్ టుడే : భక్తి భావం, త్యాగం, సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం, సమానత్వం, దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో శాంతి, సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని మహ్మద్ అజ్గర్ పేర్కొన్నారు.

# మావోయిస్ట్,నక్సలైట్లు ఆయుధాలు వీడి జన జీవనంలో కలవాలి: ఏబీవీపీ




సికింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతదేశంలో నిషేధించబడ్డ మావోయిస్టులు, నక్సలైట్లు ఆయుధాలు వీడి జనజీవనం లో కలవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఓయూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నక్సలైట్ల హింసాత్మక చర్యలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ హాజరై మాట్లాడారు. నక్సలైట్లు తుపాకీ తూటాల ద్వారానే రాజ్యాందికారం అనే బూటక సిద్ధాంతంతో అనేక మంది అమాయక విద్యార్థులను అడవుల బాట పటిస్తూ పేద తల్లితండ్రులకు తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారనీ, ఇదే నక్సలైట్లు అనేక మంది ఆదివాసీ ప్రజలను, పోలీస్ ఆఫీసర్లను, ప్రజాప్రతినిధులను ఎన్కౌంటర్ల పేరుతో హతమర్చి సమాజంలో విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. దాదాపు ఈ నక్సలైట్ల తుపాకీ తూటాలకు దేశవ్యాప్తంగా 14000 వేల మంది అమాయక ప్రజలు బలి అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ నక్సలైట్ల రూపంలో నక్సలైట్ల బూటక సిద్ధాంతనీ వ్యాప్తి చేస్తూ అమాయక విద్యార్థులను, పేద ప్రజలను సమాజానికి దూరం చేస్తూ అడవుల బాట పటిస్తూ ప్రొఫెసర్లుగా చలామని అవుతున్న వీరు, పేద ప్రజల పన్నులతో జీత భత్యలు తీసుకుంటూ సమాజ నాశనం కోసం రాజ్యాంగానికి విరుద్ధంగా హింసాత్మక చర్యల వైపు ప్రోత్సహించడం నిజంగా సిగ్గు చేటనీ, వెంటనే వీరి పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వీళ్ల కొడుకు, బిడ్డలను మాత్రం ఉన్నత చదువులకు విదేశాలకు పంపుతూ అమాయక విద్యార్థులను చదువులకు దూరం చేయడం తగునా అని ప్రశ్నించారు. నక్సలైట్లు ఆదివాసి ప్రాంతాల్లోనీ అమాయక ప్రజలను పోలీస్ ఇన్ఫర్మేర్ల పేరుతో హతమారుస్తూ, ఆదివాసి ప్రాంతాల్లో చలామణీ అవుతూ ఆ ప్రాంతాల అభివృద్ధికి వ్యతిరేకంగా గిరిజన, ఆదివాసి ప్రాంతాల్లో వారి అభివృద్ధికి దూరం చేసే విధంగా , రోడ్లను, బడ్లను, వంతెనలను, గ్రామ పంచాయతీ కార్యాలయాలను బాంబులు పెట్టి పేల్చేస్తూ, గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో ప్రభుత్వం ఏదైనా అభివృధి పేరిట పనులను ప్రారంభిస్తే ఆయా పనుల కాంట్రాక్టర్లను హత్యలు చేస్తూ, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధికి ఆటకంగా మారుతున్న వీరు ఆదివాసిల అభివృధి గురించి మాట్లాడం అంటే దయ్యాలు వేదాలు వల్లిచినట్టుగా ఉందన్నారు. ఆదివాసి బిడ్డలను చదువులకు దూరం చేస్తూ, అక్కడ విద్యాభ్యాసం చెప్పడానికి వస్తున్న అనేక మంది ఉపాధ్యాయులను భయపెడుతూ రాక్షస హింసకు పాటుపడడం నిజంగా బాధాకరమన్నారు. ఇప్పటికైనా నక్సలైట్లు తుపాకీ తూటాలు విడిచి రాజ్యంగాబద్ధంగా, ప్రజాస్వామ్యంగా ప్రజాహితం కోసం పాటుపడి, హింసాత్మక చర్యలను మానుకోని దేశ అభివృద్ధిలో పాటుపడాలనీ సూచించారు. లేని యెడలా కాలం చెల్లిన సిద్ధాంతలతో మూసదొరణితో వెళ్తే కాలగర్భంలో కలవాల్సిందేనన్నారు. ప్రజాలోకం తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉంది అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివేలి రాజు, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్స్ కమల్ సురేష్,హరిప్రసాద్, శోధ్ కన్వీనర్ సంగదీప్ స్టేట్ ఎక్యూటివ్ మెంబర్ శేఖర్,యూనివర్సిటీ విద్యార్థి నాయకులు నరేందర్,సాయితేజ ,వినీత్, మనీష్, సాయి, వేణు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి: కోట రమేష్

ముదిగొండ మండలం జూన్ 6 వాయిస్ టుడే : యువత మద్యం డ్రగ్స్ వంటి మత్తు మందు లాంటి వ్యసనాలకు దూరంగా ఉండి సమాజ భివృది కోకం పాటు పడాలని డి వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు డి వై ఎఫ్ ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య యాత్ర శుక్రవారం ముదిగొండ కు చేరుకున్న సందర్భంగా ముదిగొండ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మెట్టెల సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతుందని చావులు అత్యాచారాలు ఆత్మ హత్యలు పెరుగుతుంటే ప్రజలు తిరుగుబాటు బావుటా ఎగుర వేస్తారేమో నని పాలకులు మాత్రం ప్రజల మధ్య కులం మతం ప్రాంతం అంటూ వైశ్యమాలు సృష్టిస్తున్నారని అన్నారు దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుంటే మోడీ అమిత్ షా పానిపూరిలు అమ్ముకొని బతకండి అంటూ దేశ యువతను అవమానిస్తున్నారని ప్రశ్నించిన మేదావులు జ్ఞాపరులను పాకిస్థాన్ ఏజెంట్లు అంటూ దేశ ద్రోహ్నుగా ముద్ర వేయటం సరికాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యాత్ర రథ సారదులు డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముద్దాల ప్రభాకర్ షేక్ బషిరుద్దిన్ బృంద సభ్యులు బొడ్డు మధు రావులపటి నాగరాజు గుమ్మా ముత్తరావు పాల్గొనగా సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం వ్య కా స మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య డి వై ఎఫ్ ఐ మండల అధ్యక్షులు బట్టు రాజు నాయకులు పఠాన్ దస్తగిరి వేల్పుల లక్ష్మణ్ రేఖ వీరబాబు కొమ్ము కళ్యాణ్ కంచాని రవి తదితరులు పాల్గొన్నారు.

## నాలాల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ జూన్ 6: నాలాల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వచ్చే నాలుగు నెలల పాటు నాలాలపైనే దృష్టి పెడుతామని, హైదరాబాద్‌లో వరద నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నామని, నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని, నాలాలపై పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమణల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడకూడదని హెచ్చరించారు. రసూల్‌పురా నాలాపై ఆక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ స్పష్టం చేశారు.



## శ్రీ స్వామి వారిని దర్శించుకున్న దామోదర రాజ నర్సింహ మంత్రి వర్యులు వైద్య శాఖ, శంకర్ నాయక్ ఎమ్మెల్సీ..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ఆలయ ఈఓ ఎస్. వెంకట్రావ్ ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు .దర్శనం తదుపరి వేద ఆశీర్వచనం. అనంతరము కార్యనిర్వహణధికారి శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం, ఫోటో అందజేసియున్నారు

## యాదాద్రి కొండ పైన లక్ష పుష్పార్చన

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట ఈరోజు ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామివారి ఆలయం ముఖ మండపము నందు వైభ వంగా లక్ష పుష్పార్చననిర్వహించడం జరిగింది అర్చకులు వేదమంత్రాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు.

# గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ఇండ్ల నిర్మాణం.. అదే ప్రభుత్వ లక్ష్యం

### – భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాహింగీర్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– గూడు లేని పేదలు ఉండొద్దని, ఇందిరమ్మ పథకం ఇండ్ల నిర్మాణం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు మా బాధ్యత అని, ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభమయ్యాయని,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా పట్టణం లోని 8వార్డ్ సీతానగర్ లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లొ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన ప్రభుత్వ ఇంటి నిర్మానానికి శుక్రవారం రోజున బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వార్డ్ ఇంచార్జ్ ఇందిరమ్మ గృహ నిర్మాణ భూమి పూజ చేసి ముగ్గు పరచి నిర్మాణ విధానాన్ని వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం విడుదలవారీగా నిధులు మంజూరవుతాయని, ప్రధానంగా పేద, బడుగు, బలహీన,దళిత మైనార్టీ వర్గ కుటుంబాలకు కూడు,గుడ్డ,నీడ కోసం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,ఇందిరమ్మ కళలను దేశం లోనేక్కడ లేని విధం గా తెలంగాణా లోని 33జిల్లాలో మొదట విడత గా నియోజకవర్గానికి 3500 ఇండ్లు, భువనగిరి పట్టణానికి 12 వందల ఇండ్లు,మన ఎనిమిదో వార్డుకు పట్టణంలోనే అత్యధికంగా 30 ఇండ్లు మంజూరు చేసిందని, ఇందిరమ్మ పథకం లో మున్సిపల్ పరిధిలో 8వ వార్డు లో ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ది దారులకు ఇంటి కల సాకారం కానుందని. తెలంగాణ రాష్ట్రం లో మన భువనగిరిలో ఇక ఇల్లు లేని నిరుపేద ఉండకూడదని,కాంగ్రెస్ పార్టీ దేశం లో ఎక్కడ లేని విధం గా ఈ కార్యక్రమం అమలు చేసిందన్నారు. ఇంకా ఎవరైనా ఇల్లు లేని వారు ఉన్నచో రెండవ విడత కూడా ఉంటుందని,ఎవరు భయపడావలసిన అవసరం లేదని, ఇల్లు లేని వారి అందరికి ఇల్లు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానన్నారు.మన వార్డులో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని,రాని వారు ఇబ్బంది పడవలసిన అవసరం లేదని, నేనున్నానని నా బాధ్యత అని మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కడారి మంజుల, ఉడుత రమేష్, ఉట్కూరి భరత్ గౌడ్, డాకూరి ప్రకాష్, గోపే శివ, సిరిపంగ నాగరాజు,సంతోస్, వార్డు మున్సిపల్ ఇంచార్జ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా అధిక లాభాలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 6 : మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని చెన్నారావు పేట మండలం అమీన్‌బాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ రైతులు ఒక నెల వరి పంటను ఆలస్యంగా వేస్తున్నారని, ముందుగా వేయాలని సూచించారు.

ముఖ్యంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చుని, తెగుళ్ళ మరియు చీడ పీడలప్రభావం తగ్గించవచ్చుని అలాగే ముందుగా వరి కోయవచ్చుని వివరించారు. అలాగే, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని అలాగే రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్న సూచనలు చేశారు.

రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ,చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను కూడా చేయాలని, సమగ్ర వ్యవసాయ విధానం ను అనుసరించాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు.

రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక, వ్యవసాయాన్ని స్థిరీకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో 1.8 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించబడినదని విషయాన్ని వారు మరోసారి గుర్తు చేశారు.

అదేవిధంగా, చిన్న తరహా వ్యవసాయ యంత్రాల వాడకం ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచుకోవచ్చుని వివరించారు. రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం లో మరియు వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ లోని శాస్త్రవేత్తల సలహాలను క్రమం తప్పకుండా పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చుని రైతులకు సూచించారు. వికాషిత్ కృషి సంకల్ప్ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. రాజన్న మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, కార్యాచరణ అంశాలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమం ద్వారా రైతులలో శాస్త్రీయ అవగాహన పెంపొందించి, మెరుగైన వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం లక్ష్యమని చెప్పారు. అలాగే డా. తమ్మీ రాజు పశు పోషణ, టీకాలు మరియు పరి శుభ్రమైన పాల ఉత్పత్తి గురించి వివరించారు.

జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ ఖరీఫ్ సీజన్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, పచ్చి రొట్ట పంటలను సాగు చేయడం నేలలో భూసారం పెరుగుతుందని మరియు అధిక దిగుబడి రకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖజాయింట్ డైరెక్టర్, డా. బాలకృష్ణ , మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద ఎవరైనా లోన్ తీసుకొని పశువుల పెంపకం చేపట్టాలి అని తెలిపారు.

దామోదర్ రెడ్డి , %గూణూ%, నర్సంపేట, శాస్త్రవేత్తలు డా. రాజు మరియు శతీష్ చంద్ర , స్థానిక మండల రెవిన్యూ అధికారి ఫణికుమార్ , మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి తో పాటు రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలించిన కలెక్టర్....

అనంతరం చెన్నారావుపేట మండలం అమినాబాద్ లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించి రైతులు అందించిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.

రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల వరంగల్ తూర్పు మహిళ డిగ్రీ కళాశాలలో 2025 -2026 అడ్మిషన్లు ప్రారంభం

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 06: తెలంగాణ గురుకుల మహిళ డిగ్రి వరంగల్ తూర్పు కళాశాలలో అడ్మిషన్ల ప్రారంభం గురించి కళాశాల ప్రిన్సిపల్ డా.వి రాధిక వివరాలు తెలియజేశారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 28 టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి డబ్ల్యూ మహిళ డిగ్రీ కళాశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను బిఏ బీకాం బీఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారనీ డిగ్రీలో అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్ష 2025లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల వార్షిక ఆదాయం 1,50,000 కి మించ కూడదు ,పట్టణ ప్రాంతాల అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం రెండు లక్షలకు మించకూడదు

డిగ్రి కళాశాలలోని గ్రూపుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి

B.Sc (MPC), B.Sc (MStCs), B.Sc ( BZC ), B.Sc ( MbZC)
B.A ( H.E.P), B.Com(Computer Applications )
B.com( Business Analytics)

పైన తెలిపిన గ్రూపులలో అడ్మిషన్ పొందుటకు.. దరఖాస్తు పత్రాలను నాయుడు పెట్రోల్ పంప్ సమీపమందు గల వరంగల్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో నేరుగా సమర్పించాలి. దరఖాస్తులు స్వీకరించేందుకు చివరి తేదీ ఈ నెల 23 తేది అని ప్రిన్సిపాల్ డా. వి రాధిక తెలిపారు.

దరఖాస్తు తో పాటు జత చేయవలసిన పత్రాలు...
పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కుల మెమో
1/1 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం
కుల ధ్రువీకరణ పత్రం, 5 పాస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు
పైన తెలిపిన గ్రూపులలో చేరుటకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు త్వరగా రావాలని
ఏదైనా వివరాల కోసం
7995010683, 7702676584
ఈ రెండు నెంబర్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా. వి రాధిక కోరారు.



## నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: రుద్రంగి మండల కేంద్రంలో 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రుద్రంగి గ్రామ ప్రజల చిరకాల స్వప్నం 1 కోటి 43 లక్షలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. త్వరిత గతిన ఆస్పత్రి నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు, అధికారులకు ప్రభుత్వ విప్ సూచించారు.

# లెనిన్ నగర్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేసిన మేయర్ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు




వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 06 : నగరం లోని 42వ డివిజన్ లెనిన్ నగర్ లోనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 40 లక్షల రూపాయల కార్పొరేషన్ సాధారణ నిధులతో చేపట్టే పనులకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు

ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిర్మించే కమ్యూనిటీ హాల్ కు 40 లక్షల రూపాయలతో పాటు మొదటి అంతస్తు నిర్మాణానికి అవసరమయ్యే 60 లక్షల రూపాయలు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ లెనిన్ నగర్లో పట్టాలు లేని గుడిసె వాసులకు త్వరలో పట్టాలు ఇప్పిస్తామని కూడా హామీ ఇచ్చినారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో కూడా 42వ డివిజన్ కు ప్రాధాన్యతనిస్తానని అయన అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ లెనిన్ నగర్ ప్రాంతంతో పాటు 42 వ డివిజన్ లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులకు మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ల సహకారంతో నిధులను మంజూరు చేస్తామని అన్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటికే 42వ డివిజన్లో 80% పనులను పూర్తి చేశామని కార్పొరేటర్ కాల పరిమితి ముగిసేలోపు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి నిధులను మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కొండ మురళీధర్ రావు, గుండు సుధారాణి లకు డివిజన్ ప్రజలందరి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మా జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశ%శీ%, లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చింతపట్ల కమలాకర్, గుంటి కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మజ్జిగ తిరుమల్, మాజీ కార్పొరేటర్లు కత్తెరసాల వేణుగోపాల్, బత్తిని వసుంధర, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, సిద్ధం రాము, 42వ డివిజన్ నాయకులు పోశాల మల్లికార్జున్, పాలకుర్తి సుమన్ గౌడ్, శంకేసి అనిల్, అవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, బండ్ల ప్రవీణ్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, ఆకుల వెంకన్న, లెనిన్ నగర్ అభివృద్ధి సంఘం నాయకులు పూల రాజేందర్, పలకపాటి శ్రీనివాస్, అబ్బోజు రాజు, పలకపాటి సంజీవ్, భీమారం యాదగిరి, గొడుగు సంతోష్, ఎండి రఫీక్, మోర రాకేష్, సిహెచ్ కుమారస్వామి, లక్క రమేష్, రాయబారపు అశోక్, ఇజ్జగిరి రాజయ్య, మిటుకుల శ్రీనివాస్, సంతోష్, కత్తి అశోక్, ఉమ్మడి హైమా, గొడుగు లావణ్య, ఏరనాగుల కవిత లతోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దాతలను సన్మానించిన శ్రీధనమైసమ్మ ఆలయ అధ్యక్షుడు బాబన్న

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 6 : నగరంలోని 34వ డివిజన్ శివనగర్ మెట్ల బావి శ్రీ ధన మైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. ఈనెల 2న శ్రీ ధన మైసమ్మ ద్వితీయ వార్షికోత్సవం, గణపతి నాగేంద్ర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవం కు సహకరించిన దాతలను శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తోట బాబన్న కమిటీ ఘనంగా కండువాతో సన్మానించి శ్రీ ధన మైసమ్మ అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాబన్న మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణము ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. శివనగర్ మెట్ల బావి శ్రీ ధనమైసమ్మ అమ్మవారు భక్తుల కొంగుబంగారమై విరాజుల్లుతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## వేములవాడ తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### అనారోగ్యం, గాయాలపాలైన జీవాలకు మెరుగైన చికిత్స అందించాలి

### కోడెల కొరకు ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా : ఈ నెల 8వ తేదీన ఆదివారం వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణను పరిశీలించారు. అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్స పై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గోశాల ఆవరణలో పాడైన , నిరుపయోగంగా ఉన్న ఎండు గడ్డి మొత్తం తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాలలోని పెద్ద కోడెల ద్వారా గాయాలపాలైన చిన్న కోడెల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రక్తస్రావాన్ని శుభ్రం చేస్తూ అయోడిన్ ఇతర మెడిసిన్లు అందజేయాలని ఆదేశించారు.

**క్రిటికల్ కండిషన్‌లో ఐదు కోడెలు**

గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 కోడెల లో ఐదు జీవాల పరిస్థితి క్రిటికల్ కండిషన్లో ఉన్నాయని పశు వైద్యాధికారులు తెలిపారు. వాటికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.inలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం

### ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలకు సొంతింటి కల సాకారమవుతుందని ఏఎంపీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ గత పదేళ్లుగా నిరుపేదలు ఇళ్ల కోసం ఎదురుచూశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఏడేదిన్నర కాలంలోనే లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినిగం చేసుకుంటూ ప్రభుత్వ సూచనల మేరకు మూడు నెలల్లోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నల్లమోహన్, ధ్యావమహిపాల్ రెడ్డి, అమ్మి గల్ల గోపాల్, బోయిని పరశురాములు , వేణు,నాగేష్,కారోబర్ నాగరాజు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# ఆపరేషన్ కగార్ పేరిట సాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలి

**మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలి.**

**నరమేధాన్ని ఆపాలి**

**జూన్ 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే నిరసనను జయప్రదం చేయండి**




## విలేకర్ల సమావేశంలో వామపక్ష నేతలు పిలుపు

సూర్యాపేట: ఆపరేషన్ కగార్ పేరట సాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో వామపక్ష పార్టీల సమావేశం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మ%శీ%దారి డేవిడ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఇటీవల వరుస కాల్పుల మూలంగా చత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్‌కౌంటర్ చేశారని, ఆది మరవక ముందే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సుధాకర్ ను దారణంగా కాల్చి చంపారని అన్నారు. ఈ ఘటనను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

చర్చలకు తాము సిద్దమేనని మావోయిస్టులు పదేపదే చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవినపెట్టి అమానవీయంగా మావోయిస్టులను తుడిపెట్టే విధానాన్నిఅనుసరిస్తున్నాయని విమర్శించారు. పైగా ప్రధాని, హెూంమంత్రి ప్రకటనలు ఎన్‌కౌంటర్‌పై హర్షం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వరుసగా జరుగుతున్న ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని అంబానీ, ఆదాని వంటి కార్పోరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృత సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతి భద్రతల సమస్యగా చూడడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసులను చంపుతున్నారని విమర్శించారు. డ్రోన్ కెమెరాలతో వెతికి మరి చంపడం సమంజసం కాదన్నారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాల కాల రాయడంలోనే భాగంగా బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు చేపట్టాలని కోరారు. జూన్9న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద కాంగ్రెస్, బిఆర్ఎస్, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న,సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు, కోట గోపి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పుల్లూరి సింహాద్రి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, నాయకులు చిన్నపంగా నరసయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### ప్రధానోపాధ్యాయులు భూమయ్య

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 6 : ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందని బోయినపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమయ్య పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు చూడకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు.



## భూభారతి చట్టాన్ని రైతులు ఉపయోగించుకోవాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి పధిర గ్రామాలలో నిర్వహించిన భూభారతి సమావేశాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ ప్రజలు భూభారత్ చట్టాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టంలో రైతులకు ఉన్న ఎన్నో ఇబ్బందులను తీర్చడం జరుగుతుందన్నారు. పేరు తప్పు పడ్డ ఒకరి భూమి ఒకరి పైన ఉన్న మార్పు చేసుకోవచ్చన్నారు. గత పది సంవత్సరాల నుండి రైతులు ధరణి చట్టం మూలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కష్టాలను తీర్చడానికే భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాల వారీగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం, వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ నాయకులు గంట బుచ్చగౌడ్, మండే శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మూర్తి, వెంకటేష్, కంచర్ల రాజు, ఎల్లయ్య, భూమి రెడ్డి, దేవేందర్ యాదవ్, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.




## రోడ్డుమీద కచర సామాన్లు పారబోత

**-మెకానిక్ షాప్ ముందు నిర్వాహకం**

**-గ్రామపంచాయతీ సిబ్బంది హెచ్చరిక**

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సెకండ్ బైపాస్ జంక్షన్ వద్ద ఓ మెకానిక్ నిర్వాహకుడు తన షాపు ముందు బైకులు రిపేరు చేస్తూ కచర సామాన్లు రోడ్డుపై నిత్యం పారవేస్తుండు. దీంతో వాహనాదారుల బైకులకు పంచర్ అవుతుందని వాహనా దారులు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సిబ్బంది శుక్రవారం సదరు షాపు యజమానికి హెచ్చరిక జారీ చేశారు. కచర సామాన్లు గార్బేజిలో ఉంచే బల్దియా ట్రాక్టర్లు వేయాలని సూచించారు. ఈ పద్ధతి పాటించకపోతే జరిమానా విధిస్తామని హెచ్చరించినట్లు సమాచారం.

## తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను కలిసిన బిసి యువ నాయకుడు కలివేముల మధు



చేవెళ్ల, జూన్ 6(వాయిస్ టుడే)తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ ను శంకర్ పల్లి బీసీ యువ నాయకుడు కలివేముల మధు చెన్నైలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ణ, కుల, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కొరకు సీఎం స్టాలిన్ చేస్తున్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శం అని అభినందించారు. ఇలాంటి నాయకులు దేశానికి అవసరమని అన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి స్టాలిన్ నాయకత్వం శక్తినిస్తుందని చెప్పారు. ఆయనతో భేటీ స్ఫూర్తిదాయకంగా మిగిలి అవుతుందని అన్నారు. సీఎం స్టాలిన్ తనకు తండ్రి అయిన స్వర్గీయ తమిళనాడు మాజీ సీఎం కరుణానిధి జీవిత చరిత్ర పుస్తకాన్ని జ్ఞాపికంగా ఆటోగ్రాఫ్ చేసి ఇవ్వడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.



## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయాలి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-06వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం మియాపూర్, పూసాల కనుగల గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పంటలతో పాటు అధిక ఆదాయాన్నిచ్చే పంటలైన కూరగాయలు, పూలు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భాస్కరరావు మాట్లాడుతూ రైతులకు అధిక ఆదాయాన్నిచ్చే పంటలైన కూరగాయలు, పూలు సాగు చేయాలని సూచించారు.వరి, పత్తి పంటలతో పోల్చినప్పుడు ఎక్కువ ఆదాయమునిచ్చే ఆయిల్ పాం పంటను సాగు చేసుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలకు, మొక్కల మధ్య అంతర పంటలు సాగు చేసుకోవడానికి సబ్సిడీని ఇస్తున్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఆయిల్ ఫామ్ తోటలు నాలుగో సంవత్సరంలో ఉండి, మంచి గెలలు వచ్చాయని కోత దశలో ఉన్నాయని తెలిపారు. తక్కువ పెట్టుబడి, పెద్దగా చీడపీడలు ఆశించని, కోతులు మరియు అడవి జంతువుల బెడద కూడా తక్కువ ఉన్న పంట ఆయిల్ ఫామ్ పంట అని తెలిపారు.

కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రము ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. డైరెక్టర్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ నుంచి వచ్చిన శాస్త్రవేత్త డాక్టర్. శ్యాంసుందర్ పాల్ మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు కోళ్లు కూడా పెంచుకొని అధిక ఆదాయం పొందవచ్చని వాటి మెలకువలను వివరించారు. మండల వ్యవసాయ సహా సంచాలకులు శ్రీనాథ్ మాట్లాడుతూ వ్యవసాయంలో అమలవుతున్న పథకాలు, పంటలు, విత్తనాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ, ఇఫ్కో ప్రతినిధులు సంతోష్, రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా.. అన్నదానం మిన్న

### వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-06వాయిస్ టుడే: అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అని సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ అన్నారు , శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో కందుకూరి ప్రకాష్ రావు పద్మ దంపతుల పెళ్లిరోజు ను పురస్కరించుకొని వికలాంగుల కు అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్భం గా మహేందర్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లి రోజులను పురస్కరించుకొని వికలాంగుల కు అన్నదానం చేయాలన్నారు, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయటం లో ఎంతగానో తృప్తి ఉంటుందన్నారు. అమెరికాలో పెళ్లి రోజు వేడుకలు జరుపుకుంటున్న ప్రకాష్ రావు పద్మ దంపతులకు వికలాంగులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రిటైర్డ్ డి ఎల్ పి ఓ అబ్దుల్ షమీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిరుదు కృష్ణ , సీనియర్ జర్నలిస్టు లు సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్, సాజిద్ సెంటర్ ఇంచార్జ్ శ్రీనివాస్ సభ్యులు దేశెట్టి రమేష్ సిబ్బంది పలువురు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ!




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-06 వాయిస్ టుడే: మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు సుల్తానాబాద్ కమిషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. శుక్రవారం . మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా కార్మికులకు వైద్య బృందం చే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరి యోగక్షేమాలు చూసే మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్ వైద్యులు ఉదయ్ కుమార్, సింధుజ, మహేందర్, పి హెచ్ ఎన్ భారతి, ఏఎన్ఎం సరస్వతి, ఆశాలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

### పూజలు చేసి మొక్కలు నాటిన జోగినపల్లి రవీందర్ రావు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 6: ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మొక్కలు నాటిన రవీందర్ రావు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి రవీందర్ రావు దంపతులు కరీంనగర్లోని వారి నివాసంలో మొక్కలు నాటి అనంతరం హనుమాన్ ఆలయంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోయినపల్లి మండలం తడగొండలోని పోశమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు అనంతరం హరిత ప్రేమికులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత హారం లో బాగంగా మొక్కలు నాటారు. మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దంపతులు , బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు రవీందర్ రావు ను కలిసి పుష్ప గుచ్చాలు, పూల బొకేలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య , మాజీజెడ్పిటిసి కొనుకటి లచ్చిరెడ్డి, జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ రాములు మాజీ సర్పంచ్ చిందమ్ రమేష్ మాజీ మండల అధ్యక్షులు మల్లేశం మరియు మండల బిఆర్ఎస్ నాయకులు గుంటీ శంకర్, రమేష్ సాగర్ మరియు హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు తెలియజేస్తూ చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు

కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలుపుతూ బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేల సత్పతి ని కలిసి వినతిపత్రం అందజేశారు.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజన లోపభుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ... మున్సిపల్ రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు.ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుదీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592 గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్ గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి ప్రతి డివిజన్లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించినారు కానీ కొన్ని డివిజన్లో 2000 మరియు 3000 మాత్రమే ఉన్నాయి మరికొన్ని డివిజన్లో 7000 మరియు 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేసినారు ఇట్టి డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలను మరియు నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించడం జరిగింది సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 పీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదు. అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ట్రాలీ కారు ఢీ.. మహిళ దుర్మరణం



కారేపల్లి: బతుకుదెరువు కోసం ఊరూరా తిరుగుతూ ప్లాస్టిక్ సామగ్రి సేకరించి విక్రయించే వారి ఇంట్లో గురువారం విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మధిరకు చెందిన అద్దెంకి ఎల్లయ్యబాబు, మంగమ్మ, సాయి, మేకల సీతమ్మ(30) ట్రాలీలో భద్రాద్రి జిల్లా, ఇల్లెందు వైపు కాగితాలు, డబ్బాలు సేకరించి బస్తాల్లో కట్టుకొని ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో భాగ్యనగర్‌తండా ఉసిరికాయలపల్లి వైపు నుంచి కారు ఆర్అండ్‌బీ రోడ్డుకు వస్తుండగా కోటమైసమ్మతల్లి ప్రధాన ద్వారం వద్ద ప్రమాదవశాత్తు కారు ట్రాలీని బలంగా ఢీకొట్టింది. దీంతో సీతమ్మ అక్కడికక్కడే మృతి చెందగా సాయి తీవ్రంగా మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. మృతదేహాన్ని ఇల్లెందు, బాధితులను ఖమ్మం వైద్యశాలకు తరలించారు. ఘటన స్థలానికి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై గోపి వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ట్యాంకర్ ఢీకొని..

కొణిజర్ల: కొణిజర్ల మండలంలో రహదారి ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై సూరజ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొణిజర్ల బోనకల్లు బ్రాంచి కాలువ వద్ద ఖమ్మం వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ట్యాంకర్ ఢీకొట్టగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఏదులాపురానికి చెందిన వేర్పుల వెంకన్న(50)కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని 108 వాహనం ద్వారా ఖమ్మం తరలించి అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరేసుకున్న మహిళ చికిత్స పొందుతూ..

చంద్రుగొండ: చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన బన్నె లక్ష్మి(55) ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిందని పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. బన్నె లక్ష్మికి ముగ్గురు ఆడపిల్లలు. ముగ్గురికీ వివాహాలు చేసింది. చిన్న కుమార్తె భర్తతో గొడవపడి పుట్టింటికి రాగా ఆమెకు నచ్చజెప్పాలని చూసి వినకపోవడంతో లక్ష్మి ఈనెల 2న ఉరేసుకోగా స్థానికులు కాపాడారు. గొంతు వద్ద బాగా నొప్పిగా ఉండటంతో ఈ నెల 4న ఖమ్మంలోని వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి..

చంద్రుగొండ: చంద్రుగొండ మండలం తుంగారం పంచాయతీ కొమ్ములగూడేనికి చెందిన నోముల కొండయ్య(38) గురువారం తుంగారం నుంచి గానుగపాడుకు వెళుతుండగా రేపల్లేవాడ సమీపంలోని మలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో చెట్టుకొమ్మలను ఢీకొన్నాడు. తీవ్రంగా గాయడిన కొండయ్యను కొత్తగూడెం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కమనీయం.. ఎల్లజీవుల అమ్మ కల్యాణోత్సవం

దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. ఎల్లమ్మ, జమదగ్ని మహాముని కల్యాణ క్రతువును వైభవంగా నిర్వహించారు. శుక్రవారం గణపతి పూజతో కార్యక్రమాలు మొదలయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, కోలాటం, భజన బృందాలు, డప్పు చప్పులతో పల్లకీలో ఊరేగింపుగా ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి కల్యాణ మండపం వరకు తీసుకొచ్చారు. అమ్మవారికి ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి దంపతులు, ఈవో జల్లపల్లి జయరామయ్య, జిల్లా సహాయ కమిషనర్ కె.భాస్కర్‌లు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిచారు. యాజ్ఞికులు శ్రీ బ్రహ్మశ్రీ దేరం భాస్కర శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. డీఎస్పీ కె.శివరాంరెడ్డి, సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ సుమతి, అర్చకులు నాగోజు మల్లాచారి, చిలకమరి శ్రవణ్‌కుమారాచార్యులు, గాదే ఉమామహేశ్వరరావు, దామోదర్‌రావు, ఫణీకుమార్, మాజీ చైర్మన్‌లు కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, చనగోని యాదగిరిగౌడ్, పాలకమండలి సభ్యులు చనగోని నగేష్‌గౌడ్, పల్లెబోయిన కృష్ణయ్య జినుకుంట్ల చంద్రయ్యగౌడ్, నాగేశ్వర్‌రావు, కూసం ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. వృద్ధుడు మృతి

నేలకొండపల్లి: నేలకొండపల్లికి చెందిన కొండసాని ఉమామహేశ్వరరావు(74) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమామహేశ్వరరావు తన ఆటోతో కోడిగుడ్ల సరఫరా చేస్తుండగా గువ్వలగూడెం సమీపంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో అతను తోలుతున్న ట్రాలీ ఆటో పల్టీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సర్వజనాసుపత్రి ఎదుట కార్మికుల ఆందోళన

ఖమ్మం: సమస్యలు పరిష్కరించాలంటూ సర్వజనాసుపత్రి ఒప్పంద కార్మికులు రెండో రోజు శుక్రవారం సమ్మె కొనసాగించారు. ప్రధాన ద్వారం ఎదుట ధర్నా చేశారు. మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదంటూ సెక్యూరిటీ, శానిటేషన్, పేషెంట్ కేర్ విభాగాల కార్మికులు నిరసన తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టంచేశారు. ఈనెల 9న హైదరాబాద్ డీఎంఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని ప్రకటించారు. సీపీఎం డివిజన్ అధ్యక్షుడు వై.విక్రమ్, సీఐటీయూ, టీఐసీఐ నేతలు తుమ్మ విష్ణువర్ధన్, రామయ్య, శ్రీను, ఉపేందర్, విజయమ్మ, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

**సేవలకు అంతరాయం**

కార్మికులు విధులు బహిష్కరించడంతో ఆస్పత్రిలో ఆయా విభాగాల సేవలకు అంతరాయం ఏర్పడింది. పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. మున్సిపల్ సిబ్బందిని పిలిపించి శుభ్రం చేయించారు. కేర్‌టేకర్‌లు లేక రోగులు అసౌకర్యానికి గురయ్యారు. ఆసుపత్రి పరిసరాల్లో భద్రత దృష్ట్యా ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయంపై అధికారులు మల్లగుల్లాలు పడ్డారు. కార్మికులు అందుబాటులో లేకపోవడంతో మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. ప్లంబర్‌ను పురమాయించి సమస్యను పరిష్కరించారు.



## బీసీ సంక్షేమ సంఘం 3వ వార్డ్ అధ్యక్షుడి నియామకం

### నియామక పత్రం అందజేసిన నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్

హుజుర్ నగర్ జూన్06( వాయిస్ టుడే ప్రతినిధి) జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని 3వ వార్డు అధ్యక్షుడిగా వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు శుక్రవారం పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎత్తివేయాలని 10 శాతం ఉన్న ఓసీలలో ఆర్థికంగా వెనుకబడిన వారు ఐదు శాతం మాత్రమే ఉంటారని, ఐదు శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్, 56% ఉన్న బీసీలకు 27% రిజర్వేషన్ ఇవ్వటం వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది అన్నారు. బీసీలకు జరుగుతున్న నష్టాన్ని వివరిస్తూ బీసీ వర్గాలను క్షేత్రస్థాయిలో చైతన్య పరచవలసిన బాధ్యత బీసీ నాయకత్వంపై ఉందన్నారు. అందులో భాగంగానే వార్డుల వారిగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు, మర్రిగూడెం గ్రామ అధ్యక్షులు, కడియాల అశోక్ , హుజూర్నగర్ వార్డు అధ్యక్షులు కొత్తూరి బ్రహ్మచారి, బండి నాగేశ్వరరావు, శెట్టి శ్రీనివాస్, వేముల అఖిల్, కర్నే కృష్ణ, గంజి శివ, అనీఫ్ , ఉప్పతల లక్ష్మణ్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

హుజూర్‌నగర్ జూన్06 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంటింట శ్రీనివాస కళ్యాణం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు - రాజ్యలక్ష్మి దంపతుల నివాసంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుండి స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఊరేగింపు గా మేళతాళల మధ్య తీసుకువచ్చి అర్చకులు వినోద్ కుమార్ ల ఆధ్వర్యంలో వైభవంగా శ్రీనివాసకల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ పట్టణం లోని ఈద్గాలో బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్థనల ఏర్పాట్లను పరిశీలించిన ముస్లిం మైనార్టీ నాయకులు



హుజూర్ నగర్ జూన్ 06( వాయిస్ టుడే ప్రతినిధి) దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు అతి ముఖ్యమైన పండుగలలో రంజాన్ పండుగ తర్వాత వచ్చే బక్రీదు (ఈదుల్ అజ్ హా) పండుగను పురస్కరించుకొని హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని లింగగిరి రోడ్డు లో గల ఈద్గాలో బక్రీదు పండుగ ప్రత్యేక ప్రార్థనలకు వచ్చే ముస్లింలకు అసౌకర్యం కలగ కుండా హుజూర్ నగర్ ముస్లిం మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జీద్ వక్ఫ్ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ షేక్ బిక్కన్ హాజీ అబ్దుల్ మజీద్ ఎండి అజీజ్ పాషా లు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. పార్కింగ్ మంచినీటి వసతి ఖబరస్తాన్ లను పరిశీలించి మున్సిపల్ కమిషనర్ తో మరియు పట్టణ ఎస్సై తో మాట్లాడి బక్రీదు ప్రార్థనలకు వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు. హుజూర్ నగర్ లోని ఈద్గాలో బక్రీదు పండుగ ప్రత్యేక నమాజు శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుందని చుట్టుపక్కల గ్రామాల, హుజూర్ నగర్ పట్టణ ముస్లింలు సమయపాలన పాటించి బక్రీదు పండుగ నమాజుకు హాజరుకావాలని ఉస్మానియా మస్జిద్ ముఫ్తీ మహమ్మద్ గౌసుద్దీన్ కోరారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం కేసులలో నిందితునికి 20 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష,రూ 3900/- జరిమాన

వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.6.రాయికల్ పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు సామల్ల అరవింద్ (28 ) అనే వ్యక్తి అత్యాచార%శీ% చేసిన ఘటనలో నిందితుడిపై పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి తగిన ఆధారాలు సమర్పించగా పి.పి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా,సాక్షులను విచారించిన జిల్లా న్యాయమూర్తి సుగాలి నారాయణ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 3900/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ......సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పీపీ మల్లేశం,సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.కృష్ణకుమార్,సి మ్ ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ మరియు సి మ్ ఎస్ కానిస్టేబుల్స్ కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.